క్లుప్తంగా

జగన్ ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి


సమావేశంలో మాట్లాడుతున్న చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు సెంట్రల్: రాష్ట్రంలో దళితులకు ఇప్పటివరకూ ఏ ప్రభుత్వంలోనూ జరగని మేలు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే జరిగిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ తెలిపారు. శనివారం స్థానిక మార్కెటింగ్ యార్డు అతిథి గృహంలో దళితుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల్లో దళితులకు 70 శాతం వాటా దక్కిందన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది దళితులు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే దళితుల అభివృద్ధి, మేలైన విద్య, సంక్షేమ ఫలాలు అందుతాయనే ఆశాభావంలో ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు మైలాబత్తుల మేఖైల్ రాజు, విన్స్టన్‌బాబు, పార్శి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ చరిత్రాత్మకం

నరసాపురం రూరల్: స్వాతంత్ర్య భారతదేశంలో చట్ట సభలలో మహిళా రిజర్వేషన్ అనేది ఒక చరిత్రాత్మక నిర్ణయమని జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గూడూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నరసాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌ను స్వాగతిస్తున్నామన్నారు. అయితే బీసీ మహిళలు కోటా కూడా ఉండాలని అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ కులాల వారిలో జనగణన చేపట్టినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా నరసాపురం నియోజకవర్గ బీసీ ప్రజాసంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మల్లాడి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ నియామకపు ప్రతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కండిబోయిన సుబ్రహ్మణ్యం, శీలబోయిన సుబ్బారావు, రాయుడు కృష్ణారావు పాల్గొన్నారు.

వడలిలో అగ్ని ప్రమాదం

పెనుగొండ: వడలిలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో పెంకిటిల్లు అగ్నికి ఆహుతైంది. వడలి తూర్పు వీధి గౌడ రామాలయం ఎదురుగా ఉన్న కాసాని అంజనేయులు, కాసాని వెంకట్రావులకు చెందిన ఇంటిలో ఒక్కసారిగా మంటలు చెలరేగి పెంకుటిల్లును ఆక్రమించాయి. దీంతో పాలకొల్లు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అగ్నిమాపక సహాయాధికారి వై వీ జానకిరామ్ ఆధ్వర్యంలో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. గ్యాస్ లీకేజీ వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ఆస్తిన ష్టం సుమారు రూ.3 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి

పెనుగొండ: జగనన్న కాలనీల్లో గృహనిర్మాణం వేగవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని హౌసింగ్ పీడీ ఆర్‌సీహెచ్ ఆనందకుమార్ అన్నారు. శనివారం పెనుగొండ మండలంలో జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఇంటి నిర్మాణాలతో పాటు మురుగు సమస్య లేకుండా ఉండడానికి ఇంకుడు గుంటలను తవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ శ్రీనివాస దొర, హౌసింగ్ ఏఈ బొక్కా లక్ష్మణ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అడుగులు

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురం రూరల్: వేములదీవి పడమర గ్రామంలో ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ప్రసాదరాజు


పాలకొల్లు సెంట్రల్: ఆరోగ్య సురక్షలో కళ్లజోళ్లను అందిస్తున్న పాలకొల్లు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి

నరసాపురం రూరల్: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని వేములదీవి పడమర గ్రామంలో కాపులకొడప తుఫాన్ షెల్టర్ వద్ద శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత గ్రామంలోని సరుగుడు తిప్పలో రూ.35 లక్షల జెడ్పీ నిధులతో నిర్మించిన వుంత రోడ్డును చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, ఎంపీటీసీ మైల వీర్రాజు, సర్పంచ్ ఒడుగు ఏసుబాబు, మైలాబత్తుల శ్రీను, చినమిల్లి చందు, సంకరపు వెంకట్రావు, కడలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మండలంలోని మోడి గ్రామంలో శనివారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని చీఫ్‌విప్, ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రజలందరికీ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత రూ.5 లక్షలతో నిర్మించిన సిమ్మెంట్ రహదారిని ప్రసాదరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, సర్పంచ్ మార్రెళ్ల మాధవి, ప్రజా ప్రతినిధులు కర్రి ఏసుబాబు, దాసరి శివాజీ, కడలి ఏసుబాబు, సాధనాల నాగరాజు, వెంకట శివాజీ, అడ్డాల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యాన్ని కలగజేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. కాజ పడమర గ్రామంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ పేదలకు కూడా కార్పొరేట్ తరహా వైద్యం ఉచితంగా అందజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. శిబిరంలో డాక్టర్లు వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, సిద్దా భారతీరాణి, కిషోర్, సంతోష్‌కుమార్, సతీష్‌లు 1140 రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో 11 మందిని ఉన్నత వైద్యం నిమిత్తం ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలుపూరి కుమార దత్తాత్రేయవర్మ, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పార్టీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, సర్పంచ్ గుబ్బల వేణు గోపాలస్వామి, కాజ తూర్పు సర్పంచ్ పాలంకి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ, కాజ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుబ్బల రామకృష్ణ, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వరసాల చిట్టిబాబు, మాజీ ఎంపీటీసీ బండి ఏసుబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు చల్లా విశ్వేశ్వరరావు, దేవరపు మల్లేశ్వర రావు, దొంగ విజయ్‌కుమార్, జవదాల సువర్ణరాజు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: రాష్ట్రంలో పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పాలకొల్లు నియోజకవర్గ ఇంఛార్జి గుడాల గోపి అన్నారు. పెనుమదం శివారు ఎస్ఆర్ఆర్‌పేటలో సచివాలయం-2 పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని పరిశీలించారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, పెనుమదం, అప్పన్నచెరువు సర్పంచ్‌లు తానేటి బాబూరావు, బీరా కుమారి, సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి, ఉపసర్పంచ్ పితాని చిన్నా పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: రాష్ట్రంలో పేదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్యసురక్షను ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని వడలి సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు అన్నారు. వడలిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించారు. ఆరోగ్య సురక్షకు వందలాది మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి పరీక్షలు అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రెడ్డి గణేశ్వరరావు, చిటికెన దుర్గాభవానీ బాబీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనరు నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి(బాబీ), చిన్నం రామిరెడ్డి, బండారు దుర్గాప్రసాద్, మద్దు శ్రీనివాస రావు పాల్గొన్నారు.

కుటుంబ పెద్ద ఆరోగ్యమే శ్రీరామ రక్ష

పాలకొల్లు సెంట్రల్: ప్రతీ కుటుంబం సుభిక్షంగా ఉండాలంటే ఆ కుటుంబంలో ఉన్న సభ్యులంతా ఆరోగ్యవంతంగా ఉండాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతీ గ్రామం, పట్టణాల్లో ఆరోగ్య సురక్ష శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారని పాలకొల్లు వైఎస్సార్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. శనివారం పాలకొల్లు మండలం వెలివెలి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ప్రజల ముందుకే చేరుకుంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ, మండల కన్వీనర్ మైలాబత్తుల మైఖేల్‌రాజు, సర్పంచ్ కైలా సింహాచలం, గూడూరి వెంకట నరసింహరావు, కందుల వెంకటేశ్వరరావు, విత్తనాల నరసింహరావు, పొడుమూడి జ్యోతి వెంకటేశ్వరరావు, మన్యం బాబూరావు, గుమ్మాపు సూర్యవరప్రసాద్ పాల్గొన్నారు.

మహాలక్ష్మీ నమోస్తుతే..


పెనుగొండ: లక్ష్మీ దేవిగా మూలవిరాట్ వాసవీ మాత


యలమంచిలి: మేడపాడులో ఐశ్వర్యాంబిక అలంకరణ


నరసాపురం: ప్రత్యేక అలంకరణలో చినమామిడిపల్లి నాగారమ్మ


నరసాపురం రూరల్: ఎల్బీచర్ల చిర్లపాలెంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

గ్రామాల్లో దసరా సరదా నెలకొంది. గ్రామ దేవతల ఆలయాలతో పాటు అమ్మవార్ల ఆలయాల వద్ద, వివిధ సంఘాలు ఏర్పాటు చేసిన పందిళ్ల వద్ద అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. దసరాలో ఏడో రోజు సందర్భంగా అమ్మవార్లను మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. పెనుగొండ వాసవీ శాంతి ధాం, పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. – సాక్షి, నెట్‌వర్క్

బస్సుయాత్రను జయప్రదం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సామాజిక న్యాయం జరిగిందని, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని వాటిని వివరించేందుకు ఈ నెల 27న చేపట్టే సామాజిక న్యాయ బస్సు యాత్ర ను విజయవంత చేయాలని రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మొగల్తూరు మండలం ముత్యాలపల్లి జాతీయ రహదారి పక్కన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసాపురం నియోజకవర్గంలో ఈ నెల 27న వైఎస్సార్ సీపీ సామాజిక చైతన్య బస్సుయాత్ర, నవంబర్ 1 నుండీ నవంబర్ 30 వరకూ వై ఏపీ నీడ్స్ జగన్? కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నాయి.

డ్రెయినేజీల నిర్మాణాలకు ప్రాధాన్యత


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న సీతారాముని చెరువు వాసులు

పెనుగొండ: నియోజకవర్గంలో డ్రెయినేజీల నిర్మాణానికే ప్రాధన్యాత నిస్తున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ములపర్రు సీతారాముని చెరువులో ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటూ డ్రెయినేజీ నిర్మాణం పూర్తి చేయించిన మాజీమంత్రి శ్రీరంగనాథరాజుకు సంఘ పెద్దలు తూర్పుపాలెంలో శనివారం కృతజ్ఞతలు తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి వెళ్లినపుడు సమస్యలను గుర్తించి, వాటిని ప్రతీ సచివాలయానికి కేటాయించిన రూ.20 లక్షలతో పరిష్కరించడంతో పాటు, మరికొన్ని నిధులు మంజూరు చేసి ఇతర సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ములపర్రులో కోటి రూపాయలకు పైగా అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. సీతారాముని చెరువు, పితాని వారి పాలెంల్లో ఇప్పటికే డ్రెయినేజీ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు యాండ్ర శ్రీను, .ఊటాలధర్మారావు, ఊటాల వెంకటేశ్వరరావు, బీర నాగరాజు, బీర వెంకటేశ్వర్లు, ఊటాల కృష్ణ బీర సత్యనారాయణ, దిడ్ల ఏడుకొండలు పాల్గొన్నారు.

రామతులసి కుటుంబ సభ్యులకు పరామర్శ

మండలంఓలని నత్తారామేశ్వరం గ్రామ సర్పంచ్ వెలగల ధర్మారెడ్డి మాతృమూర్తి వెలగల రామతులసి ఇటీవల మృతి చెందారు. ఆమె మృతపట్ల మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారం కుటుంబ సభ్యలను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తం చేసారు.

మహిళలు స్వయం శక్తితో ఎదగాలి


స్వయం సహాయక సంఘాల స్టాల్స్‌ను తిలకిస్తున్న ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు సెంట్రల్: మహిళలు స్వయం శక్తితో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేయూతనందిస్తుందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. శనివారం స్థానిక మార్కెటింగ్ యార్డు ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల అర్బన్ మార్కెట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత, కాపునేస్తం వంటి పథకాలతో మహిళలు వాళ్లకాళ్లపై వాళ్లు నిలబడే అవకాశం కలిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దిత్సవం

పాలకొల్లు సెంట్రల్: ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించడంలో పోలీసులు ముందుంటారని నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు పట్టణంలో ఏర్పాటుచేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో గోపి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎస్ ముత్యాలరావు, ఏఎస్సై మార్‌లింగం పాల్గొన్నారు.